THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 102086 సంపాదకుడు ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd No H 92

సంవత్సరానికి
ఆర నెలకు
మూడు నెలలకు
నిడివాపి
అదివారం వంటి.
మూడు నెలలకు తక్కువ చందా స్వీకరింపబడదు.

సంపుటి: 19 సంచిక: 108 హైదరాబాదు, గురువారం 28-4-1966 4 పేజీలు 7 పైసలు

గోపాలన్, నంబూద్రిపాద్‌ల విడుదల

తిరువనంతపురం, ఏప్రిల్ 27

కేరళలో డిటెన్షన్‌లోఉన్న పార్లమెంటు అతివాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎ. కె. గోపాలన్, అతివాదకమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ మరి 47 గురు డిటెన్యూలు విడుదలకావించబడుతూ నేడు ఉత్తర్వులు జారీ అయ్యాయి. నేడు విడుదలవుతున్నవారిలో 40 మంది పెరోల్ మీద ఉన్నవారే. ఇకపోతే కేరళలో 8 మంది అతివాద కమ్యూనిస్టులు మాత్రమే ఇంకా డిటెన్షన్‌లో ఉన్నట్లు.

అవాంతర స్థితిపోదు, కొన్నిప్రాంతాలకే రక్షణ సంబంధాలు

లోకసభలో హోంమంత్రి శ్రీనందా ప్రకటన

కేంద్ర ప్రభుత్వనిర్ణయం వివరిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

దేశములో అవాంతర పరిస్థితిని ప్రస్తుతానికి రద్దు పరచడం జరగదనీ భారత రక్షణనిబంధనలు మాత్రం కొన్ని సరిహద్దు రాష్ట్రాలకు కేంద్ర పాలిత ప్రాంతాలకు రక్షణకు సంబంధించిన కొన్ని ప్రయోజనాలకు పరిమితం చేయడం జరుగుతుందనీ నేడు లోకసభలో కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రకటించారు

రాజ్యాంగం ప్రకారం ప్రకటించిన ఒకఉత్తర్వును రద్దుపరిస్తే ఆ ఉత్తర్వు అంశాలు అమలు జరగవలసివస్తే ప్రాంతాలలో వాటిని పరిమితంగా అమలుపరిచే అవకాశం లేదు కాబట్టి రాజ్యాంగం పరిధిలోనైన ఇబ్బందిపోకుండా అవాంతర పరిస్థితిని రద్దుపరచడం ప్రస్తుతం జరగడంలేదని శ్రీ నందా వివరించారు.

నేడు లోకసభలో శ్రీ నందా ఈ ప్రకటన చేయగానే ప్రతిపక్షాలవారు "సిగ్గు సిగ్గు" అని నినాదాలు కూడా చేశారు.

పోలింగ్ పద్ధతిపై తర్క నేడు చేపట్టబడినప్పుడు శ్రీ నందా ఆత్మయిక పరిస్థితి తొలగించ జరదని తెలిపారు- రక్షణ నిబంధనల్ని పరిమితము చేస్తూ ప్రస్తుత పార్లమెంటు సమావేశములోనే తగు శాసనం ప్రవేశపెట్టబడుతుందనీ మామూలుచట్టాలనే అమలుగా పరిచయించి అవసర చర్యలకు గాను వాడుకోవాల్సిందిగా రాష్ట్రాలకు సలహా నివ్వబడ్డాయనీ శ్రీ నందా అన్నారు- ఆత్మయిక పరిస్థితి క్రింద ప్రభుత్వాధికారులు తీసుకున్న చర్యలకు గాని వారిపై ఎట్టి నేరారోపణలు జరుగకుండా రాజ్యాంగములో సవరణ తేవాలన్న ఆలోచన ఉన్నట్లు కూడా ఆయన తెల్పారు- దేశములో ప్రిజెంటివ్ డిటెన్షన్‌లో ఉన్న 158 మంది డిటెన్యూల్లో 25 మంది తప్ప అందరినీ విడుదలచేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయన్నారు-

రక్షణ నిబంధనలు ఆ సు వర్తించే రాష్ట్రాలు. ప్రాంతాలు ఏవో రాష్ట్రపతి ప్రకటనలో స్పష్టపరచబడగలదని శ్రీ నందా తెలియజేశారు.

హిందీ భాషావ్యాప్తికై స్వచ్ఛంద సంస్థలకు కేంద్ర సహాయం

దరఖాస్తులు పంపుకొనే గడువు తేది జూన్ 31

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

దేశంలో వివిధ ప్రాంతాలలో అందును ముఖ్యంగా హిందీ మాట్లాడని ప్రాంతాలలో హిందీప్రచారకస్వచ్ఛంద సంస్థలు, సంఘాలు హిందీ భాషా వ్యాప్తికి, ఇతర కార్యక్రమాలు నిర్వహించడానికిగాను 1966 - 67 లో ఆర్థిక సహాయం నిమిత్తం దరఖాస్తులు పంపుకోవలసిందిగా కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ కోరడమైంది. ఈదరఖాస్తులు 1966 జూన్ 30 వ తేదీలోగా కేంద్ర మంత్రిత్వ శాఖకు పంపుకోవాలి ఆ యా సంస్థలు, సంఘాలు దరఖాస్తులు రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖల ద్వారా పంపుకోవాలి. కేంద్ర విద్యా మంత్రిత్వశాఖకు వీటిని సకాలములో పంపడానికి వీలుగా కనీసము 30రోజులు ముందుగా రాష్ట్రప్రభుత్వ విద్యాశాఖకు అందచెయ్యాలి.

దరఖాస్తు ఫారాలు, నియమనిబంధనలు కేంద్ర విద్యామంత్రిత్వ శాఖకు (భాషావిభాగం 76 వ నెం గది, ఎం. బ్లాకు, న్యూఢిల్లీ)గాని కలకత్తాలోని కేంద్ర హిందీ వ్యవహారాల డైరెక్టర్ కేంద్ర రాజ్యాలయానికి గాని ఈ కార్యాలయంతాలూకు మద్రాసులోని శాఖకుగాని రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖకుగాని వ్రాసి తెప్పించుకొనవచ్చును.

గినీపై భద్రతామండలికి ఘనా ఫిర్యాదు

మాజీ అధ్యక్షులు నుక్రుమాకు ప్రోత్సాహం ఇస్తున్నందుకు

న్యూయార్క్, ఏప్రిల్ 27

పదవీభ్రష్టుడైన డాక్టర్ నుక్రుమాకు గినీ అధ్యక్షులు సోకోటోరె మద్దతు ఇస్తున్నందుకు భద్రతామండలికి ఘనా నేడు ఆక్షేపణను తెలిపింది. నుక్రుమాకు మద్దతు ఇవ్వడం ఘనా అంతరంగిక వ్యవహారాలలో జోక్యము కల్పించుకోవడమే అవుతుందని ఘనా ప్రతినిధి ఫ్రెడిక్ ఆఖుర్ స్టు లేఖ వ్రాశాడు, ఆ లేఖలో గినీ అధ్యక్షులు సోకోటోరె చర్యలు యుద్ధ ప్రకటన అంతర్జాతీయ శాంతిభద్రతలకు ప్రమాదాన్ని కల్గించేవిగా ఉన్నాయనుకున్నారు కాబట్టి భద్రతామండలి నుక్రుమాకు గినీ కేంద్రంగా ఉపయోగపడరాదని ఈ లేఖలో సూచించాడు.

మెక్సికో యూనివర్సిటీ విద్యార్థుల హస్తగతం

మెక్సికోసిటీ, ఏప్రిల్ 27

మెక్సికో జాతీయ విశ్వవిద్యాలయాన్ని నేడు వేలమంది విద్యార్థులు హస్తగతం చేసుకొన్నారు. యూనివర్సిటి రెక్టర్‌ను విద్యార్థులు బలవంతంగా రాజీనామా చేయించిన తరువాత విద్యార్థులు విశ్వవిద్యాలయభవనాలను ఆక్రమించారు.

విశ్వవిద్యాలయ పరిపాలనలో మార్పులు, పరీక్షపెట్టాలని, లాస్కూల్ డైరెక్టర్‌నుతొలగించాలనివిద్యార్థులు చెసిన డిమాండ్‌ను గత రాత్రి రెక్టర్ అంగీకరించనందున విద్యార్థులు పై చర్య తీసుకొన్నారు.

పోపుతో గ్రోమికో ఆంతరంగిక చర్చలు

అఖిల ఐరోపా అధినేతల అత్యున్నత స్థాయి సమావేశం జరగాలని రష్యా విదేశాంగ మంత్రి సూచన

వాటికన్‌సిటి, ఏప్రిల్ 27

ఇటలీలో అరుదైనవాలు చరిత్రాత్మకమయిన పర్యటన నేడు ముగించుకొని రష్యా విదేశాంగ మంత్రి ఆండ్రి గ్రోమికో 40 నిమిషాలపాటు పోప్ పాల్‌తో సమాలోచనలు జరిపాడు. అనంతరము విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ గ్రోమికో పశ్చిమ ఐరోపా రాజ్యాలు, తూర్పు ఐరోపా రాజ్యాలమధ్య వివాదాల పరిష్కారానికి అత్యున్నత స్థాయిలో ఐరోపా అధినేతల సమావేశం జరగాలని ప్రతిపాదించారు

ఒప్పందానికి రావాలన్న అభిప్రాయమే లేనప్పుడు మరితీవ్ర అవమానాలకు సంఘటనలకు ఒకరికొకరు తీసిపోకుండా సవరిస్తారు. పరస్పరంకలిసి జీవిస్తారని అది, అదిజరగదని ఇది ప్రతిపాదనలు పరిశీలిస్తుంటే ఒప్పందం పట్ల అభిలాష ఉన్నంతవరకు అని గ్రోమికోవిశేషాలు గోష్ఠిలో అన్నారు.

పోప్ పాల్ వేడికడ్డ రష్యావిదేశాంగమంత్రి ఆండ్రి గ్రోమికోతోసమావేశం జరిపారు

ఒక ప్రముఖ కమ్యూనిస్టు అధికారిని పోప్ కలుసుకోడం ఇదేమొదటిసారి.

ఇటలీలో వి కమ్యూనిస్టుపార్టీ రష్యాపార్టీవైపు సుముఖంగేనుకోడమూ కైస్తవమతాధికారుల దృష్టిలో కూడా కమ్యూనిస్టుపార్టీకి గౌరవ కలిగించడమూ గ్రోమికో పోపు సందర్శనం ఉద్దేశాలని భావించబడుతున్నది.

ఐరోపా అధినేతల సమావేశంలో శాంతిస్థాపన ముద్దేశించి రష్యా, ఇతర దేశాలూ కూడించిన వివిధ ప్రతిపాదనలు పరిశీలించవచ్చునని గ్రోమికో నేడు మాట్లాడుతూ విదేశీ బలాల్ని తగ్గించడం, విస్ఫోట ఉపసంహరించడం అణ్వస్త్ర రహిత ప్రాంతాల ఏర్పాటు, అన్నవి సమస్త శాంతియుత పరిష్కారం మున్నగునవి ఆలోచించ తగునని కూడా ఆయన ప్రస్తావించాడు. యీ సమావేశములో అమెరికా పాల్గొనవచ్చునా అన్నవిశ్నకాయన ఐరోపా సమస్యలు ముఖ్యంగా ఐరోపారాజ్యాలకు ప్రధానమైనవి అనిజవాబిచ్చాడు. పోప్‌తో తన సమావేశం పైత్రి నేటు స్థాయిని జరిగిందని పేర్కొంటూ గ్రోమికో తాము మాట్లాడిన అంశాలను గురించి వివరించనిరాకరించాడు.

పాధారణంగా ప్రముఖులు విదేశీయులయినప్పుడు పోప్ వారితో డిపేపము యంకన్న ఎక్కువ సమయం నేడు గ్రోమికోతో చర్చిస్తూ గడిపినట్లు పేర్కొనబడుతున్నది. ఇరువురూ యుద్ధాన్ని నిరోధించడానికి ప్రజాపాట్లు, శాంతిస్థాపనకు విధాంత భేదాలు, మతభేదాలు అడ్డురాకూడని స్థితిమున్నగువిషయాలు చర్చించినట్లు టాస్ వార్తాసంస్థ ఒక ప్రకటన జారీచేసింది.

గోవా స్వాతంత్ర్య యోధుల సంఘ సభ్యుల అరెస్టు

పాణజీమ్, ఏప్రిల్ 27

గోవా స్వాతంత్ర్యయోధులసంఘం కార్యనిర్వాహక సమితికి చెందిన పదమందిని నేడిక్కడ పోలీసులు అరెస్టుచేశారు. సచివాలయంవద్ద పోలీసునిషేధాజ్ఞల్ని ఉల్లంఘించినందుకు పోలీసులు అరెస్టు చేసిన వారిలో సంఘ ఉపాధ్యక్షులు శ్రీఅల్వారో పెరైరా, కార్యదర్శులు శ్రీఅశోక్, శ్రీమార్క్ ఫెర్నాండెజ్ శ్రీప్రభాకర్ గోడ్గి, తెంగె తదితరులు వున్నారు.

వీరందరినీ ఈరాత్రి 8-30 లకు విడుదలచేసినట్లు ప్రకటించింది

గోవాస్వాతంత్ర్య యోధులకు మహారాష్ట్ర ప్రభుత్వం పురస్కారాలు కల్పించడంకుకు విరసనగా ఈసంఘసభ్యులు వీధులగుండా ఊరేగింపుగా వెళ్ళారు. పురస్కారాల మంత్రివిలాసరావుదేశాయి మరణించారు.

ఇండియా, జపాన్-సోవియట్ ఏకీభావం

చైనా ప్రమాదాన్ని ఎదుర్కొనుటకు అవసరం

లండన్, ఏప్రిల్ 27

ఇండియా-సోవియట్ యూనియన్ సహకారం జపాన్ మద్దతుతో పర్వతే ఆసియాకూటమి చైనా ప్రమాదాన్ని సమర్థంగా అడ్డుకొనగలదని మాజీ బ్రిటిష్ ప్రధాని పర్ అలెక్ డగ్లాస్ హోం అన్నారు. ఆసియాలోని స్వతంత్ర రాజ్యాలు తమ భద్రతను తామే చూచుకోవాలని పాశ్చాత్య రాజ్యాలు ఆధారాన్ని తమపైనేనుకోవడంమానాలని ఈతను అభిప్రాయపడినారు.

పాకిస్తాన్‌చేత ఫ్లైట్ ఒప్పంద ఉల్లంఘన

రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

కాశ్మీర్ ఒప్పందాన్ని పాకిస్తాన్ బుద్ధిపూర్వకంగా బహిరంగంగా ఉల్లంఘిస్తున్నదనీ బాధ్యతారాహిత్యము ద్వారా శాంతి పాడి చరిత్రలోనే సాధించబడినదానికే వైదాలోకుక్కుళ్ళయి ప్రయత్నిస్తున్నదనీ రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడిక్కడ జాతిని హెచ్చరిస్తూ పేర్కొన్నారు.

వాల్డు దివాల వైమానికాధికారుల సమావేశంలో శ్రీ చవాన్ ప్రసంగించారు. వైమానికశాఖ అసమర్థంగా మెలగాలన్నారు.

సేవాధికుల సమావేశాలు కూడా ఢిల్లీలో జరుగుతున్నాయి నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సేవాధికుల సమావేశంలో పాల్గొన్నారు.

రక్షణమంత్రి శ్రీ చవాన్ భారత వైమానికశాఖ గత పెషావరు యుద్ధములో చూపిన సామర్థ్యాన్ని ప్రశంసించి భారతీయ వైమానికులు అన్ని స్థాయిల్లోనూ సుశిక్షితులని నిరూపించుకున్నారన్నారు.

ఏర్ ఛీఫ్ మార్షల్ అర్జున్‌సింగ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు- వైమానికాధికారులుపాల్గొంటారు 1964 లో సమావేశమైనారు.

వైమానికులకు ప్రొమోషన్ల అవకాశాలను కల్పించడాన్ని గురించి, వివాహితులకు తగు వసతులు కల్పించడాన్ని గురించికూడా రక్షణ మంత్రి శ్రీచవాన్ తన ప్రసంగంలో ప్రస్తావించారు.

సామిక సంక్షేమ రంగములో ప్రగతి

పంచవర్షప్రణాళిక నివేదిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

1965 63లో సామాజిక సంక్షేమ రంగములో ప్రగతి పథకాలు, పెద్దలు, పిల్లలు, పెద్దలు పిల్లలు, ఉద్యోగ కార్మికులు, పాఠశాలలు, పాఠశాలలు, పాఠశాలల

కాలిక్ ఫ్రీం కాలు.

ప్రభాత్ ఇంక్

ప్రభాత్ ఇండస్ట్రియల్ వర్క్స్, అల్వాల్-(మహారాష్ట్ర)

2వ వారం

యావత్ ప్రపంచాన్ని భయోత్పాతంలో ముంచిన రాతనుడు

ఓ. ఎస్. ఎస్. 117 మిషన్ ఫర్ ఎ కిల్లర్

(వయోజనులకు మాత్రమే)

(తుస్టుమన్ కలర్, ఫాస్టోస్కోప్)



నౌరంగ్-హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

-విజయ రిలీజ్

6 వ సంయుక్త వారం

మినర్వా ఫిక్చర్స్: (మద్రాసు)

సూరజ్

(టెక్నికలర్)

తా: వైజయంతిమాల, రాజేంద్రకుమార్, అజిత్, ముంతాజ్, జాగిర్దార్, దేవిద్, ఆగ, జానీవాకర్.

దర్శకత్వం: టి. ప్రకాశరావు

సంగీతం: శంకర్ - జైకిషన్

జమ్‌ఖుద్ మహల్

(పర్‌కండివన్డు). హైదరాబాద్

మినర్వా-పత్రికాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మినర్వాలో ఆటలవేళలలో అడ్వాన్సుగా టికెట్లు రిజర్వుచేసుకోండి

మరియు ఆశోక్ నిజామాబాద్ శ్రీవిజయ హన్మకొండ

తదుపరి మార్పు:

రీగల్ - లాతూర్

ఆశోక్ దేశాయ్ అండ్ కంపెనీ, రిలీజ్

నగరంలో ఇద్దరు గజదొంగల అరెస్టు

హైదరాబాదు, 27 ఏప్రిల్

అంటవగరాలలో ఇటీవల వరుసగా కొన్ని దొంగతనాలు చేసిన ఇద్దరు పేరు మోసిన గజదొంగలు మోమిన్ అలీ, అవ్వర్ అలీని పోలీస్ క్రైమ్ బ్రాంచి వారు నిన్న అరెస్టు చేశారు.

మోమిన్ అలీవద్ద బేగంబజారులో, రేస్ బజారులో 10 చోట్ల లో మొత్తం రూ. వెయ్యి విలువగల వెండి-బంగారు నగలు పట్టుబడినాయి.

అవ్వర్ అలీవద్ద పోలీసులు రూ. 800 విలువగల వస్తువులను పట్టుకొన్నారు.

హైదరాబాద్ పరాభవ సం॥
వైశాఖ శుద్ధ అష్టమి
రా 8-14 పుష్యమి ప 1-48
రాత్ర 1-47 మొ: 3-17 వరకు
(శాలివాహనశకము: 8-2-1888)
28-4-1966 గురువారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

28 ఏప్రిల్ 1966 గురువారం

అవినీతి నేరాల అభివృద్ధి

—(o)—

కేంద్ర హోం మంత్రాంగపు నేర పరిశోధనా సంస్థ వార్షిక నివేదికను అనుసరించి 1965 లో అవినీతి, లంచగొండితనం, ధనదుర్వినియోగం, నిజాయితీ లోపించడంవల్ల కలిగిన నేరాల సంఖ్య పెరిగినదని చెప్పబడుతున్నది. గత సంవత్సరం కొత్తగా ఇట్టి నేరాలు 2039 కనుగొనబడినవి. 1964లో కనుగొన్నట్టి ఈ రకం నేరాల సంఖ్య 1895 మాత్రమే. ఈ నేరాలన్నీ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించినవే. రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన అవినీతి నేరాల చిత్రం వేరే ఉంటుంది.

ఈ అంకెలు కేంద్రప్రభుత్వ పరిశోధన సంస్థ సమర్థతను ఒక వైపు సూచిస్తున్నా సమాజంలో అవినీతి, లంచగొండితనం లాంటి జాడ్యాలు ఎలా పెరుగుతున్నాయో స్పష్టం చేస్తున్నాయి.

1956 నుండి అవినీతి నిరోధానికై ప్రారంభించిన వివిధ ఉద్యమాలవల్ల ఎన్నో కొత్త కేసులు పట్టుకొనబడటం ప్రత్యేక పోలీస్ శాఖ వారి పని వాలుగు రెట్లు పెరుగడం జరిగింది. 1956 లో ఇట్టి నేరాల సంఖ్య 551 మాత్రమే ఉండెను. ఈసంస్థ దర్యాప్తునకు తీసుకొనవలసిన అవినీతి నేరాలకు సంబంధించిన ఫిర్యాదులు 404 ఉన్నాయని ఈ నివేదికలో కలదు. కేవలం అధికారులకు సంబంధించినవి మాత్రమేకాక ప్రయివేటు వ్యక్తులకు సంబంధించిన అవినీతి నేరాల సంఖ్య ఈ మధ్య పెరిగినది. ప్రయివేటు వ్యక్తుల నేరాలు అనగా ఎగుమతులు దిగుమతులు ఆదాయపు పన్ను జాయింట్ స్టాక్ కంపెనీలు కస్టమ్సు నిబంధనలు విదేశీ మారక ద్రవ్యానికి సంబంధించినవి.

ఏ దేశంలోనైనా అవినీతి నేరాలు లేక హత్యలు దొంగతనాలవంటి సాధారణ నేరాల సంఖ్య పెరుగడం సమాజ ప్రగతికి చిహ్నం కాజాలదు. ప్రజల మనస్తత్వాలు ఆలోచనా ధోరణులనుబట్టి సమాజంలో మార్పులువస్తూ ఉంటాయి అవినీతికి లంచగొండితనంలాంటి సమాజాన్ని పట్టిపీడించే జాడ్యాలకు సంబంధించి పలువురుపలురకాల అభిప్రాయాలను వెల్లడిస్తూ ఉండటం సహజం. వీని మూలకారణాలే మిటో ఏకరువు పెట్టడం గూడా సులభమే. నిర్మూలనే జటిలమైనది ప్రభుత్వ కార్యాలయాలలో తమ పనులకు త్వరితంగా పూర్తి చేయించుకొనుటకు లేక తమకు అనుకూలముగా వ్యవహారాలను తేల్చుకొనుటకు ఎవరైనా లంచం ఇవ్వడానికి సిద్ధం కావడం సంభవిస్తుంది. వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజలిచ్చిన రెడ్ టేపిజం ఇట్టి అవినీతిని పెంచుతున్నది. కంట్రోలు కోటాలు పర్మిట్లన్నవి గూడా ఈ అవినీతికి ప్రధాన ఆశయాలైనవి.

మన దేశంలో అవినీతి, లంచగొండితనం, హత్యలు, దోపిడులవంటి నేరాలు ఇతర దేశాలతో పోల్చిచూస్తే అధికముగా లేకపోవచ్చును. వాస్తవముకన్నా ప్రచారమే అధికముగా ఉండవచ్చు. ప్రభుత్వ కృషికి అనధికారులు గూడా అండదండగా నిలబడుతే ఈ నేరాల నిర్మూలన సుకరమై సమాజంలో ఆరోగ్యప్రదమైన వాతావరణం ఏర్పడుతుంది. అనధికార సంస్థలు ఇట్టి నేరాల ఆచూకీ తీయడంలోను, పట్టి ఇవ్వడంలోను ఎక్కువ శ్రద్ధ చూపాలి.

అందాన్ని చేకూర్చే చికిత్సలు

మాస్కో, 26 ఏప్రిల్

ఒకమనిషికి వంకర ముక్కు, వంకర చెవులో వున్నాయనుకొండి వాటివల్ల ఆతని జీవితానికి నష్టము ఏమీ కలగనిమాట నిజమే. కాని, అవి ఆ మనిషిలో అనేకసార్లు మానసిక వ్యధకు కారణాలుకావచ్చు. చాలా తరచుగా యీలోపాలు, మనుష్యుల ప్రవర్తనలను, మనోభావాలను మార్చివేస్తూ వుంటాయి. వారు నలుగురితో కలవరు. యెవరికీ కనబడకుండా ఒంటరిగా వుండటానికి ప్రయత్నిస్తారు. ప్రకృతివల్లనూ, ప్రమాదాలవల్లనూ వచ్చిన ఆలోపాలను సరిదిద్దేసంస్థ ఒకటి రష్యన్ ఫెడరేషనులో వుంది అదే సౌందర్యపోషణ శాస్త్ర పరిశోధక సంస్థ. రష్యన్ ఫెడరేషన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ దానిని నిర్వహిస్తోంది.

మేము ఆసంస్థను సందర్శించడానికి వెళ్ళినప్పుడు, విశాలమైన వేదికలు, కొద్దిగా పైకి వంపు తిరిగివున్న ముక్కు చిరునవ్వులతో వికసించిన చక్కని ముఖముగల ఒక యువతిని మాకు పరిచయం చేశారు. ఆ అమ్మాయిబాలా సంతోషంగా వుంది. శస్త్రచికిత్స ఆమె రూపు రేఖలనే పూర్తిగా మార్చివేసింది. అంతకు ముందున్న వంకర ముక్కు ఆమెను అందవికారిగా చేసింది. అప్పుడు ఆమెను కొందరు జాలితోనూ, కొందరు అసహ్యంతోనూ చూస్తూ వుండేవారు. ఆమెనలుగురితో కలిసేదికాదు కలిసినా ఎవరితోనూ మాట్లాడేది కాదు. ఆమె ముఖములో వున్న లోపాన్ని యీసంస్థవారిప్పుడు సరిచేశారు. అందమైనదానిగా చేశారు.

ఆదేవిధంగా పక్కలకు పొడుచుకు వచ్చే పెద్ద చెవులుండి అందవికారంగా కనబడే మరొక యువకునికి కూడా శస్త్ర చికిత్స చేయబడింది. అతడిప్పుడు చక్కగా వున్నాడు.

ఈ సంస్థవారు, పుట్టుకతో వచ్చిన లోపాలను మాత్రమే సరిచేయడము లేదు. ప్రమాదాలవల్ల అందవికారులైనవారిని కూడా బాగుచేస్తున్నారు. జారిపడ్డగని ప్రమాదములో వికృతమైపోయిన ఒక గని పనివాని ముఖానికి విద్యుచ్ఛక్తితో ప్రత్యేక చికిత్స చేసి మామూలు ముఖంలాగా తయారు చేశారు. అలాగే ఒక స్త్రీ ముఖం మీద వున్న మశూచికపు మచ్చలను, ఒక బాలుని ముఖంమీదవున్న కాలిన మచ్చలను కూడా పోగొట్టారు.

అయితే, చర్మరోగాలవల్ల ఇతర వ్యాధులవల్ల ఏర్పడే మచ్చల మాట ఏమిటి? వాటినికూడా ఆ సంస్థవారు రూపు మాపుతున్నారు. విద్యుచ్ఛక్తి సహాయముతో కొన్ని రకాల కణితులను పోగొడుతున్నారు. ప్రత్యేక రూపములో నున్న నక్షత్రపు సహాయముతో పులిపిరి కాయలను బాధ కలుగకుండా తొలగిస్తున్నారు.

అంతేగాక మరొక రకపు రోగులకు చికిత్స చేసే విభాగము కూడా ఆ సంస్థలో వుంది వారంతా ప్రకృతివల్లగాని, ప్రమాదాలవల్ల గాని, అందవికారులయినవారు కారు. గొప్పలోపం. అదొక విరోచిత కార్యమనుకుని చేతుల మీద చిన్నతనములో పచ్చలొట్లు పొడిపించుకున్నవారు. ఇప్పుడా చేతులను యితరులకు కనబడకుండా కప్పివెట్టుకుంటున్నవారు. శస్త్రచికిత్సలద్వారానూ, విద్యుచ్ఛక్తి సహాయముతో ఆ పచ్చలొట్లను పోగొడుతున్నారు.

ఆ సంస్థవారు ప్లాస్టిక్ శస్త్రచికిత్సల ద్వారానే గాక, శరీరవ్యాయామాలు పై పూతలకుపయోగించే క్రీములు మలాములు మొదలైనవాటి ద్వారా కూడా సౌందర్యపోషణకు తోడ్పడుతున్నారు.

అంతేగాక, ముఖాలకుపయోగించే పౌడర్లు, క్రీములు మొదలైనసౌందర్య పోషక పదార్థాలలో హార్మోనులు, ఎంజైమ్సు, విటమినులు, ఎమినోయాసిడ్సుకూడా చేర్చి తయారు చేస్తున్నారు, జీవశాస్త్రరీత్యా యీపదార్థాలు శరీరాన్ని ఆరోగ్యవంతముగా వుంచుతాయి.

అయితే ఒకరికి మంచిచేసేవి మరొకరికి చెడు చేయవచ్చు. ఈ పరిశోధక సంస్థలో పనిచేసే నిపుణులకు ఎవరికి ఏది ఉపయోగించాలో తెలుసు. ఉదాహరణకు రక్తపు పోటుతో బాధపడే స్త్రీ ముఖానికి మర్దనచేయకూడదు. ఆదేవిధంగా సున్నితమైన ముఖానికి నీటి అవిరితో స్నానం పనికిరాదు. అయితే, ఎక్కువ కొవ్వుతో బిడ్డకాలే ముఖాలకు అవిరి పట్టడము మంచిది. దానివల్ల శరీరపు సూక్ష్మరంధ్రాలలో వున్న కొవ్వు కరిగిపోయి అవి శుభ్రపడతాయి.

ఇంకొక విషయాన్ని కూడా మనం తెలుసుకోవాలి. స్నోలు, క్రీములు, పౌడర్లు మొదలయినవి ముఖానికి అందాన్ని, యౌవనాన్ని తెచ్చిపెట్టవు. ఈ సౌందర్య చికిత్సలతోపాటు శరీరపు ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవడము చాలా ముఖ్యం. అవసరమైతే మందులు, విటమినులు, హార్మోనులు తీసుకోవడం, ఆహార నియమాలు పాటించడం, వనిచేయడం, శరీర వ్యాయామం చేయడం, తగిన విశ్రాంతి తీసుకోవడం మొదలయిన జాగ్రత్తలు వహించాలి.

ఇట్టతలను పోగొట్టడానికి, లేదా జుట్టురాలుటను చాలవరకు తగ్గించడానికి, తలమీది చర్మం నిరుపెక్కడము లేక ఎక్కువతడ్డు కారడం మొదలైన వాటికి కూడా ఈ సంస్థవారు కొత్త పద్ధతులనుపయోగించి చికిత్స చేస్తున్నారు.

నేటి సౌందర్య పోషణ శాస్త్రము, ఇతర విజ్ఞానశాస్త్ర శాఖలైన శరీరశాస్త్రం, జీవరసాయన శాస్త్రము, జీవధాతు శాస్త్రం మొదలయినవాటిపైనే ఆధారపడి వుంది. మనుష్యుల ముఖాలలో వుండే లోపాలను సరిదిద్దడం, అకాల వార్ధక్యం రాకుండా చేయడం, వారుఎక్కువ రోజులు చురుకుగా పనిచేసేటట్లు చేయడం మొదలయినవే యీ సౌందర్య పోషణ శాస్త్రం నిర్వర్తించవలసినకర్తవ్యాలు.

(నాస్తికవార్తా సంస్థ)

మే 9 నుండి గోఖలే శత జయంతిఉత్సవాలు

పూనా 27 ఏప్రిల్

సర్వెంట్స్ ఆఫ్ ఇండియాసొసైటి స్థాపకులు స్వర్గీయ గోపాలకృష్ణ గోఖలే శతజయంతి ఉత్సవాలను ఇక్కడ సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటి భవనాలలో రాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్ మే 9 న ప్రారంభిస్తారు.

సొసైటీఅధ్యక్షులు పండిత హృదయ్ నాథ్ కుంజ్రూ అధ్యక్షత వహిస్తారు.

జాతీయ నాయకులు గోఖలే జీవితం తదితర అంశాలపై వరుసగా మే 10, 11, 12 న డా॥ సి. పి. రామస్వామి అయ్యర్, శ్రీ పి. యస్. సవ్రూ, డా॥ డి. ఆర్. గాడ్గిల్ ఉపన్యసించగలరు.

ఈ సందర్భములో గోఖలే ఉపన్యాసాలు, రచనలతో కూడుకున్న రెండో సంపుటాన్ని కూడా ఆవిష్కరిస్తారు.

మహబూబ్‌నగర్ అభివృద్ధి కృషి సమీక్ష

మహబూబ్‌నగర్, 27 ఏప్రిల్

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తు స్థాయీసంఘం సమావేశము నిన్న ఇక్కడ కలెక్టర్ శ్రీ ఎస్. ఎన్. అచంట అధ్యక్షతన జరిగింది.

వయోజన విద్యా పథకం అమలు నిమిత్తం అచ్చంపేట్ పంచాయత్ సమితికి రు. 10 వేలు మంజూరుచేశారు.

ఈ జిల్లాకు తెలంగాణ ప్రాంతీయ సంఘం కేటాయించిన రు. 75 లక్షలలో రు. 42 లక్షలు రోడ్లనిర్మాణానికిగాను మంజూరు చేయగా ఇంకవరకు రు 33 లక్షల వ్యయం జరిగినది.

ట్రాక్టర్ కొనుగోలుకు అచ్చంపేట సమితికి రు. 15 వేలు అమంగల్, కొల్లాపూర్ బ్లాకులలో విద్యుచ్ఛక్తి నాగలికోసం రు. 5 వేల చొప్పున మంజూరు చేశారు. 1964-66లో ఆంధ్రప్రదేశ్‌లో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు అమలుచేయడములో ఈజిల్లా ప్రథమస్థానం పొందినదని తెలుస్తున్నది.

మిడ్జిల్ పంచాయత్ గ్రామసభ

మహబూబ్‌నగర్, 27 ఏప్రిల్

మిడ్జిల్ పంచాయత్ కార్యాలయములో ఇటీవల జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ కె. కె. రెడ్డి గ్రామసభకు ప్రారంభోత్సవము చేశారు.

సర్పంచ్ శ్రీ బి. పాపిరెడ్డి సభకు నివేదిక సమర్పించారు. మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ కోటేశ్వరరావు అధికోత్పత్తికి తీసుకున్న చర్యలను వివరించారు.

కల్వకుర్తి పంచాయత్ సమితి అధ్యక్షులు శ్రీ డి. గోపాలరెడ్డి ముగింపు ఉపన్యాసం ఇచ్చారు.

శ్రీ బి. పాపిరెడ్డి వందన సమర్పణ చేశారు.

రెండు నెలల్లో కొత్త ఉక్కు కర్మాగారాల ఏర్పాటుపైనిర్ణయాలు

—శ్రీ టి. ఎన్. సింగ్

న్యూఢిల్లీ, 27 ఏప్రిల్

బాల్లో ప్రణాళికలో ఉక్కు ఉత్పత్తికి అర్థికమైన కేటాయింపు లేనందున ప్లానింగ్ కమీషన్ స్థిరపరిచిన పిమ్మట ముప్పైనందు ఉక్కు కర్మాగారాల స్థాపన జరిగే ప్రదేశాల విషయమై తాను నిర్ణయం గైకొంటానని కేంద్ర ఉక్కు ఇనుము వ్యవహారాల మంత్రి శ్రీ టి. ఎన్ సింగ్ లోకసభలో ప్రకటించారు.

తన శాఖ పద్దులపై చర్చకు శ్రీ సింగ్ నేడు జవాబిస్తూ ఉక్కు ఉత్పత్తికి ప్లానింగ్ కమీషన్ ఆర్థిక కేటాయింపులు రానో నెలా రెండు నెల్లో తేగలవన్నారు.

ఉక్కు కర్మాగారాల ప్లానింగ్ ముందు తూపుతో జాగ్రత్తగా జరుగవలసి ఉంటుందనీ దేశానికి 25 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవసరమౌతుందనీ వచ్చే రెండు ప్రణాళికల్లో ప్రస్తుత ఉక్కు ఉత్పత్తి పెంచుదల సాధించాలనీ శ్రీ టి ఎన్. సింగ్ అన్నారు.

చర్చ సందర్భంగా దివ్యాటి మంత్రి శ్రీ పి సి సేథీ తోక్యం కల్పించుకొని దుర్గాపూర్ ఆలాయ్ కర్మాగారం మన్నుందు విస్తరింపజేసే విషయం ప్రభుత్వం పరిశీలనలో ఉందని తెలియజేశారు. కొన్ని తరహాల ఉక్కు ఉత్పత్తుల్ని డీకంట్రోలు చేయాలన్న ప్రభుత్వం ధనాన్ని అయన సమర్థించారు. రాజ్ కమిటీ సిఫారసులు బట్టి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని చెప్పారు.

మూడో ప్రణాళికలో ఉక్కు ఉత్పత్తి లక్ష్యాలు సాధించబడవందుకు ప్రభుత్వ ఉక్కు కర్మాగారాల్లో అసమర్థ నిర్వహణ సాగుతున్నదని చర్చ సందర్భంగా పలువురు సభ్యులు విమర్శించారు.

ఐదో ఉక్కు కర్మాగారం విశాఖపట్టణంలో ఏర్పాటు చేయాలని కొందరు ఆంధ్ర సభ్యులు హైదరాబాదులో స్థాపించాలని కొందరు మైసూరు సభ్యులు ఆశ్యర్థించారు. ఒరిస్సాలో ఇంకో ఉక్కు కర్మాగారం ఏర్పాటు కావాలని ఒక ఒరిస్సా సభ్యుడు కోరారు.

చక్కెర ఎగుమతుల వల్ల ఈయేడు 14కోట్ల విదేశీ మారకద్రవ్య లబ్ధి

న్యూఢిల్లీ, 27 ఏప్రిల్

ఈ సంవత్సరంలో చక్కెర ఎగుమతులద్వారా 13-14కోట్ల రూపాయల విదేశీమారక ద్రవ్యము లభించగలదని కేంద్రవాణిజ్య వ్యవసాయ శాఖ ఉపమంత్రి శ్రీ ఎ.పి. సింగ్ నేడు లోకసభలో తెలిపారు. 1965లో 8 97 లక్షల టన్నుల చక్కెర ఎగుమతికి అనుమతిగా ఒప్పందాలు కుదుర్చుకోవడానికి భారతీయ చక్కెరమిల్లుల సంస్థకు అనుమతి ఇవ్వబడినట్లాయన చెప్పారుకూడా.

చక్కెరధర కంట్రోలు చేయబడినందున ఎగుమతులవల్ల ధర పెరగడము గాని దేశంలో వాడకానికి కొరత ఏర్పడడం గాని ఉండబోదని ఆయన స్పష్టంచేశారు.

మరోప్రశ్నకు కేంద్రవాణిజ్యమంత్రి శ్రీ సి.సుబ్రహ్మణ్యం జవాబుచెబుతూ 1965 చక్కెర ఎగుమతుల వల్ల 11 26 కోట్ల విదేశీమారక ద్రవ్యము లభించిందనీ అయితే సబ్సిడీగా ఈ ఎగుమతులకై 17.5కోట్లు ఇవ్వాల్సివచ్చిందనీ దేశంలోధరకు విదేశాల్లో చక్కెర ధరకు ఇంతతేడా ఉందనీ అన్నారు సబ్సిడీ చెల్లింపు తక్కువగా ఉంటుందికాబట్టి ధర తక్కువగాఉన్న రాష్ట్రాల నుండే చక్కెర ఎగుమతులు జరుగుతున్నాయన్నారు.

పంజాబీ సూబా ఎల్లల నిర్ణయం

1961 జనాభా లెక్కల ప్రాతిపదికగా తీసుకొని పంజాబీ సూబాకు ఎల్లల నిర్ణయించాలని ప్రభుత్వం పరిశీలించాలని ఆయోగ్యుడు సర్దార్ హుకుం సింగ్ కోరారు.

1961 జనాభా లెక్కల ప్రాతిపదికగా తీసుకొని పంజాబీ సూబాకు ఎల్లల నిర్ణయించాలని ప్రభుత్వం పరిశీలించాలని ఆయోగ్యుడు సర్దార్ హుకుం సింగ్ కోరారు.

పంజాబీ సూబా ఎల్లల నిర్ణయానికి కమిషన్ కు మార్చించడాన్ని అకాలీదళ్ కార్యవర్గము (సంత్ గ్రూపు) నేడు విమర్శించింది. ఈ సరిహద్దుల నిర్ణయించడములో తహసీల్ ను యూనిట్ గా తీసుకోవాలనడం గూడా సరికాదన్నది. 1961 జనాభా లెక్కలు భాషాప్రాతిపదికపై జరుగలేదని కేవలం మతప్రాతిపదికపై జరిగాయని భాషా ప్రాతిపదికపైనే పరిహద్దుల నిర్ణయం జరుగాలని ఈ కార్యవర్గం కోరింది.

జాతీయ దళాల తొలిజట్టు శిక్షణ పూర్తి

ఈనెల 30వ తేదీన డిప్లొమాల ప్రదానం

న్యూఢిల్లీ, 27 ఏప్రిల్

ఇండోర్‌కు సమీపంలో కారబాహాలో కేంద్ర శిక్షణ సంస్థలో జాతీయ దళాలశిక్షణ పూర్తిచేసిన దాదాపు 250 మంది బాల బాలికలకు ఈనెల 30వ తేదీన ఇక్కడ ప్రత్యేకముగా ఏర్పాటయ్యే ఉత్సవములో డిప్లొమాలు, సర్టిఫికేట్లు ప్రదానము చేస్తారు. వ్యాయామ విద్య, సాంస్కృతిక కార్యక్రమాలు, జాతీయ అదర్శాల సాధన విషయంలో శిక్షణనుంచి ఎన్నో విలువనేచే సరళగ పథకం ఒకటి రూపొందించి ఆ పథకం క్రింద ఈ సంస్థలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ పథకము దేశంలో అన్ని ఉన్నత పాఠశాలలోనూ అమలుపరచేందుకు 1965లో ప్రభుత్వం ఆమోదించింది. వివిధ రాష్ట్రాల నుంచి కేంద్ర పాలిత ప్రాంతాలనుంచీ వచ్చిన యువతీ యువకులకు ఈ పథకము క్రింద గట్టి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇటువంటి శిక్షణ పొందిన తొలిజట్టు ఇదే.

నూనెమిల్లు ప్రేలుడు మృతుల సంఖ్య 42కి వృద్ధి

బొంబాయి, 27 ఏప్రిల్

నిన్న యిక్కడ అమ్ రోలీ వద్ద నూనెమిల్లులో జరిగిన ప్రేలుడులో మరణించిన వ్యక్తుల సంఖ్య నేటి ఉదయం వరకు 42కి పెరిగినట్టు తెలుస్తున్నది.

ఈ ప్రేలుడు ప్రమాదం కారణాలను దర్యాప్తు జరపడానికి మహారాష్ట్ర ప్రభుత్వం ఏకైక సభ్యునితో దర్యాప్తు సంఘాన్ని నియమించిందని కార్మికమంత్రి శ్రీ యస్. యమ్. తికడే చెల్లడించారు.

మహబూబ్‌నగర్‌లో సినీ గాయకి శ్రీమతి జానకి సంగీత కచేరి

మహబూబ్‌నగర్, 27 ఏప్రిల్

మహబూబ్‌నగర్ శాఖ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసయిటీ సహాయార్థము ఇటీవల టవున్ హాల్‌లో సినీ గాయకి శ్రీమతి యస్. జానకి సంగీత కచేరి శ్రీమతి జయలక్ష్మి బాలాజీ అండ్ పార్టీ వారి నృత్యప్రదర్శనాలు కూడా జరిగాయి. రాష్ట్రశాఖ చైర్మన్ శ్రీమతి పాన్నమ్మశాసనపిళ్ళై సమక్షములో ఈ ప్రదర్శనలు జరిగాయి. జిల్లాకలెక్టర్ సతీమణి శ్రీమతి ఎస్. ఎస్. అచంట ఈకార్యక్రమాల ఏర్పాటుకు ఉత్సాహంగా పనిచేశారు.

అక్రమధాన్యం పట్టుబడి

హైదరాబాదు, 27 ఏప్రిల్

విజయవాడలోని ప్రత్యేక గూఢచారి దళం నిన్న గన్నవరంలోని ఒక బియ్యంమిల్లుమీదదాడిచేసి 450 బస్తాల రహస్యధాన్యం పట్టుకున్నారు ఈ ధాన్యం విలువ 15 వేల రూపాయలుంటుంది.

ఈ గూఢచారి దళం ఏలూరులో రు.8200 విలువచేసే అక్కుళ్ల బియ్యం ఖమ్మంజిల్లాకు రహస్యంగా రవాణా అవుతుండగా పట్టుకున్నదికూడా. వారిద్దరివరు మరిఇద్దరు అరెస్టయ్యారు.

....

దేశంలో కిరసనాయిలు కొరతలేదు

పంపకంలోనే లోపముందని శ్రీ అలగేశన్ ప్రకటన

న్యూఢిల్లీ, 27 ఏప్రిల్

దేశంలో కిరసనాయిలు కొరత లేదు కాని పంపకం ఏర్పాట్లు మాత్రం సంతృప్తికరంగా లేవని నేడు లోకసభలో పెట్రోలియమ్ - కెమికల్స్ శాఖమంత్రి శ్రీ ఎ. వి. అలగేశన్ అంగీకరించారు.

కలకత్తా బొంబాయి, మద్రాస్ నగరాలలో కిరసనాయిలు కొరత తీవ్రముగాఉన్నందున అనేకమంది సభ్యులు కురిపించినప్రశ్నలవర్షానికిమంత్రితనమాధానమిస్తూ పంపకం ఏర్పాట్లను కట్టుదిట్టం చేయగలమని హామీఇచ్చారు. ఆయా రాష్ట్రాలలో కిరసనాయిలు ప్రజలకు సక్రమంగా అందుబాటులోకి వచ్చే ఏర్పాట్లుచేయవలసిందని తాము రాష్ట్ర ప్రభుత్వాలకు బాధ్యతగా చెప్పామని ఆయన చెప్పారు.

లేఖిని

మునిసిపల్ కార్పొరేషన్ సిబ్బంది వేతనాలు

ఆర్యా!

మున్సిపల్ కార్పొరేషన్‌లో శానిటరి ఇన్‌స్పెక్టర్స్ వాల్గవ గ్రేడ్ క్లర్క్స్; శానిటరి జవాన్స్; శామాటిక్; స్వీపర్స్ తదితరులు కలరు. వీరి వేతనాలు అతి స్వల్పమైనవి. వీరు చేయునని క్లిష్టము; కార్యశక్తితో కూడి యున్నది. మున్సిపల్ వార్డు ఆఫీసులో క్లర్కులు చేయు పనిని "జవానులు" చేయుచున్నారు. కాని వేతనాలలోఏమిమార్పులేదు. జవాన్స్ చాలవరకు "మెట్రిక్ లేషన్" ప్యాసైనవారున్నారు. శానిటరి ఇన్‌స్పెక్టర్స్ మెట్రిక్ ప్యాసై ఉన్నవారిపోవును. కాని చాలావరకుశానిటరిఇన్స్పెక్టర్లు బి. ఎ. తరతర డిగ్రీలున్నను వారికి ప్రమోషన్ ఇవ్వలేదు. వీరికి వేతనాలు కూడ తృప్తికరంగా లేవు.

ప్రస్తుతము శానిటరి ఇన్‌స్పెక్టర్స్ గ్రేడ్ రూ॥ 140 నుండి 260 వరకు వాల్గవ గ్రేడ్ క్లర్క్సు గ్రేడ్ రు॥ 70 నుండి 100 వరకు జవాన్స్‌కు రు॥ 55 నుండి 70 వరకు మరియు శామాటి; స్వీపర్లకు రు॥ 50 నుండి 65 వరకు; మాత్రమే యిస్తున్నారు. మరియు పైకిల్ అలవెన్సు క్రింద శానిటరిఇన్స్పెక్టర్లకు నెలకు రూ॥ 12, జవాన్‌లకు నేవలం రూ.8 ఇస్తున్నారు. ఇది మిక్కిలి స్వల్పమైనది.

బజారులో వస్తువుల ధరలు నానాటికి విపరీతంగా పెరిగిపోవుచున్నవి. ఇట్టి పరిస్థితులలో వీరికి జీవనం గడవడం కష్టంగా యున్నది. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కరువు భత్యము లభించకమునుపే ప్రతి వస్తువుపై 10 శాతంకంటే మించి ధరలు పెరిగిపోయినవి. మున్సిపల్ కార్పొరేషన్ నేవట్టిన కౌశధరల రేషన్ షాపులలో రెండు సంవత్సరాల క్రితం "క్లర్క్స్" గా వ్యవహరింప బడెడివారిని ప్రస్తుతం అనగా 1965 మార్చి తరువాత "జవాన్స్"గా మార్చివారు. వీరికి ఇంతవరకు కూడ ప్రమోషన్ యివ్వలేదు. కనుక మున్సిపల్ కార్పొరేషన్ వీరి కష్టములను గుర్తించి శానిటరి ఇన్‌స్పెక్టర్‌లకు గ్రేడ్ రూ॥ 180 నుండి 300 వరకు, వాల్గవ గ్రేడ్ క్లర్కులకు 100 నుండి 150 వరకు, జవాన్‌లకు 70 నుండి 100 వరకు; శామాటి స్వీపర్లకు 55 నుండి 70 వరకు పెంచగలరని విజ్ఞప్తి.

కరువు భత్యం క్రింద 1 ఏప్రిల్ 1966 నుండి అమలులోనున్న రూ॥ 7 నుండి 40 లను అని మే నెల జీతంతో కలిపి; మరియు 1966 మార్చి నుండి మంజూరయిన సైకిల్ అలవెన్సు రూ॥ 5 లు కూడా ఇప్పించగలరని మున్సిపల్ కమిషనర్ గారినికోరుచున్నాను.

ఇట్లు

"ఒక శానిటరి జవాన్"

హైదరాబాద్

...

అసిఫాబాద్ బ్రిడ్జిగుండా ప్రయాణికులరవాణాను అనుమతించాలి

ఆర్యా!

అసిఫాబాద్‌కు అరమైలు దూరములో నున్న బ్రిడ్జి కూలిపోయి బాదాపు ఐదు సంవత్సరములయినది. మూడు సంవత్సరముల క్రితం దాని ప్రక్కనే నూతన బ్రిడ్జికనిప్రారంభమై ఈయేటికి పూర్తి అవద. ఈఐదుసంవత్సరములలో అసిఫాబాద్ ప్రజలు మరి ఇతర ప్రయాణికులు, ఆర్. టి. సి. పడిన అవస్థలు వర్ణనాతీతము. చిన్నపాటి వర్షానికి కూడ మట్టి జిగటిగా నుండుటచే యేవైపుకు వస్తులు లారీలు జీపులు ఆవైపునఆగిపోవును. అప్పుడు. ప్రయాణీకులు పిల్లా, పెల్లతోను గాక వారుతెచ్చుకొన్న సామానుతోనుపడిన అవస్థలు ఈ ఐదు సంవత్సరములనుండి నేను కళ్ళారా చూస్తున్నాను. వారి ప్రయాణమంతాఒకఎత్తు బ్రిడ్జిదాటుట ఒకఎత్తుగా ప్రజలుబాధపడుచున్నారు. అప్పుడప్పుడు "డైవర్షన్"లో లారీలు జీపులు కూడా లోతైన పడ్డ సంఘటనలు లేకపోలేదు. ఈ సంఘటనలలో ఒకరిద్దరు మరణించుటకూడా జరిగినది. డైవర్షన్‌లో లారీలులోతైనపడినప్పుడు ప్రయాణీకులకు మరికొన్నిబాధలుకలుగుచు నిజముగా ఆ బాధలను అనుభవించిన వారికే గాని, యెంత వివరించినా చాలదు.

ఇప్పుడు బ్రిడ్జిపని పూర్తి అయినదికాని అప్రోచ్‌రోడ్ పూర్తి కాలేదని కుంటిసాకుతో ఇప్పటికి బ్రిడ్జిని ప్రయాణీకుల సౌకర్యార్థం వినియోగించుట లేదు ముఖ్యముగా అప్రోచ్ రోడు యొక్క పని ఏనుగ నడకగా ఎందుకు సాగుతుందో అదిగేబాధులున్నారా? లేరా? అనే సంశయం కలుగుచున్నది.

మరొక విషయం రిబ్బన్ తుంచి నాన్ని పురస్కరించుకొని బ్రిడ్జి ప్రారంభోత్సవం జరుగునని వినికిడివిని ప్రజలు ఎంతగానో ఆనందించిరి. త్వరలో బ్రిడ్జి పూర్తి అగునని తలంచి ఆర్. టి. సి. అధికారులు మంచిర్యాలలోనున్న "సబ్‌డిపోను అసిఫాబాద్‌కు తరలించిర

భీమా సంస్థ ఋణానికై ఆర్. టి. సి. అభ్యర్థన

హైదరాబాదు, ఏప్రిల్ 27

హాల్లో ప్రధానకార్యాలయంలో అభివృద్ధిపథకాల్ని అమలుపరచ గలిగేందుకుగాను రాష్ట్ర రోడ్డురవాణాసంస్థ జీవితభీమాసంస్థనుండి ఋణాన్ని అభ్యర్థించింది. భీమాసంస్థ నుండి ఋణాన్ని కోరిన రోడ్ రవాణా సంస్థ దేశంలో ఇదొక్కటే.

భీమా సంస్థ ఇచ్చే ఋణం మీద వ్యాపారరేటుపై వడ్డీ ఇస్తానని ఆర్. టి.సి. అంగీకరించినా భీమా సంస్థ ప్రభుత్వ గ్యారంటిని కోరింది. ఇటు వడ్డీ, ఆటుగ్యారంటీ రెండూ ఇవ్వడం వలనుకాదని ఈవిషయం భీమాసంస్థలు ఆర్. టి. సి. ఉత్తర ప్రత్యుత్తరాలో అరుపుతున్నదనీ తెలుస్తున్నది.

రష్యా నుండి 2వేల ట్రాక్టర్ల కొనుగోలుకు ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

భారత ప్రభుత్వము రష్యానుండి రూ. 84 లక్షలు విలువచేసే 2 వేల ట్రాక్టర్లు ఇతరవిడిభాగాలను దిగుమతి చేసుకోవాలని నిర్ణయించింది.

ఈ సంవత్సరంలోనే రూ.50 లక్షలు విలువచేసే కాలర్ ట్రాక్టర్లనుకూడా రష్యానుండి దిగుమతి చేసుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

లోకసభలోనేడు శ్రీ కొల్లా వెంకయ్య కు సమాధానమిస్తూ ఆహార వ్యవసాయశాఖ డిప్యూటీమంత్రి శ్రీ యస్. డి. మిశ్రా పై అంశం వెల్లడించారు.

ప్రభుత్వ కర్మాగారాలలో బోనస్ చెల్లింపునకు విజ్ఞప్తి

శ్రీ వేదుల జగన్నాథం, తదితరులచే కేంద్ర కార్మిక మంత్రికి మెమోరాండం

హైదరాబాదు, ఏప్రిల్ 27

రాష్ట్ర ప్రభుత్వ అధికారం క్రింద నడుస్తున్న కర్మాగారాలలోని కార్మికులకు బోనస్‌లు చెల్లించకపోవడం లేదనీయమని శ్రీ వేదుల జగన్నాథం విచారం వెలిబుచ్చారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని బోనస్ చట్టాన్ని అమలుపర్చి 1964 నుండి కనీస-అత్యధిక బోనస్‌లు చెల్లించాలని ఆదేశించినా ప్రయోజనం లేకపోయిందని ఆయన విమర్శించారు.

ఆంధ్ర ఆర్. టి. సి జాతీయ కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి, ఆర్. టి. సి. మినిస్టీరియల్ స్టాఫ్ సంఘం ప్రెసిడెంటు శ్రీ జగన్నాథంతోపాటు శ్రీ సుబ్బారావు, శ్రీ వందనంతో కూడుకున్న ప్రతినిధివర్గం నిన్నఇక్కడ బేగంపేట విమానాశ్రయంవద్ద కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జగజీవనరాంకు ఒక మెమోరాండం సమర్పించారు.

రోడ్డు రవాణా పరిశ్రమలోని కార్మికులకు అసలు జీతంలోని పగం శాతంమేర కాల్పనిక జీతం హెచ్చింపులోసం వెంటనే ఒక వేతన నిర్ణాయక సవిధానాన్ని నియమించాలని ఈ ప్రతినిధివర్గం డిమాండుచేసింది.

రాష్ట్ర ప్రభుత్వంతో ఈ అంశాన్ని తాము చర్చించగలరని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది

జనగామ హర్తాలు

జనగామ మోటార్ డ్రైవర్ సంఘ ఎన్నికలు

(మా విలేఖరి)

జనగామ, ఏప్రిల్ 27

ఇటీవల యూనియన్ ఆఫీసులో దాదాపు 40 మంది డ్రైవరులుచేరి ఎన్నికలు జరుపుకొన్నారు.

ప్రెసిడెంటుగా ఎస్. లక్ష్మయ్య కార్యదర్శిగా ఎస్. అమృతారావు, ఏకగ్రీవముగా ఎన్నికయినారు. కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు గొల్ల సత్తయ్య, గొల్ల మల్లయ్య, ఎం. డి. ఆమాద్, ఎం. డి. మద్దూమ్, ఎం. డి. ఖాసిమ్.

టూరిస్టు బస్సుకు ప్రమాదం

ఇటీవల సిద్దిపేటనుండి తిరుపతికి వెళ్ళే టూరిస్టు సర్విస్ జనగామకూ 10 మైళ్ళ దూరంలో బొల్తాపడింది. గాయలు తగిలినవారిని జనగామ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. చనిపోయిన వ్యక్తి టూరిస్టు కంట్రాక్టరు. అని తెలుస్తున్నది. రోడ్డు బాగులేకపోవడమే ప్రమాదము సంభవించినట్టు ప్రజలు భావిస్తున్నారు.

మంచి సుగంధపరిమళ రుచికి

Lasa Special Tea

LAMSA Choclate Tea — FINE FLAVOUR — BEST COLOUR — CHOCOLATE TASTE — SPECIAL BLEND

లంసా చాకొలేట్ టీని

లాసా స్పెషల్ టీని

ఎల్లప్పుడు ఉపయోగించండి

అన్ని పావులలోను దొరుకును

నీలగిరి టీ ఎంపోరియం

మోజంజాహి మార్కెట్, హైదరాబాద్.

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒక వేళ మీరు చిన్న తనములో తెలుగా తిరిగినను, లేక వయస్సు జారిన కారణముగా, బలహీనతగాను మరియు అనేక విధములుగా పాధారణమైన మందులను తీసుకొనుట వలన రోగము వయసు వాళ విడుగు చెందిన యెడల ఈ ప్రఖ్యాతి గాంచిన

డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిస్టర్డు) సెక్స్ స్పెషలిస్టు

వారి విధములైన గుప్త రోగములను వయసుచేసిన వారినికలిసికొని పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును, యౌవనమును, మరల 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

సరముల యొక్క బలహీనతకు మందులవలెనే వాళ, విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడ బాగుచేయబడును. దీని వలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము..... ఉ॥ 8 గం॥ నుండి 1 గం. సా॥ 4 గం॥ నుండి 9-30 గం॥

రాయ్ మెడికల్ హాల్

1వ అంతస్తు సెంట్రల్ మేరీస్‌రోడ్, మహానార్ టాకీస్ సమీపమున

సికింద్రాబాద్.

"అమ్మా, నా ప్యారీ మిఠాయిలన్నీ కావాలంటున్నాను!"

వాడి వంతు మిఠాయిలు ఎందుకిస్తాడు? పిల్లలు పెద్దలువారా చిరకరము పుష్టికరము అగు మంచి ప్యారీ మిఠాయిలు అనిచ్ఛామనిగ్రహించారు. ఎటువంటి సంపన్నమైన కరే పిల్లలు ప్యారీ మిఠాయిలను తినకుండా ఉండలేరు. పిల్లలుగానో లేక అందంగా అమ్మి చేయబడ్డ ప్యాన్సీ పద్దాలలో దోపుగానో కొనండి. పంచుకోండి. ప్యారీ మిఠాయిలలో జీవితము ఎంతో విలాసవంతము.

Parry's

ప్యారీస్ కన్ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు

మొయినుద్దౌలా టెన్నిస్ టోర్నమెంటు

శివశంకర్‌కు మూడు బిరుదాలు

హైదరాబాద్, ఏప్రిల్ 27

పీపుల్స్ క్లబ్‌లో జరిగిన మొయినుద్దౌలా టెన్నిస్ టోర్నమెంటులో- మహిళల సింగిల్స్ మినహా మిగతా అన్ని విభాగాలలో మిశ్రా పోదరీ సోదరులే గెలుచుకున్నారు. కాగా శివశంకర్ మిశ్రాకు మూడు బిరుదాలు లభించాయి- వివిధ పోటీల ఫలితాలు ఈ విధముగా వున్నాయి:

పురుషుల సింగిల్సు: ఎస్. ఎస్. మిశ్రా శంభూ నాథ్ మిశ్రాపై 8-6, 6-1 స్కోరుతో విజయం పొందాడు.

మహిళల సింగిల్సు, శ్రీమతి సరస్వతిరెడ్డి శ్రీమతి కుంజాను ఓడించింది. స్కోరు: 9-7, 6-1.

బాలుర సింగిల్స్: టి సత్యనారాయణ శంభూనాథ్ మిశ్రాతో ఓడిపోయాడు. స్కోరు: 6-3, 4-6, 6-2.

పురుషుల డబుల్స్: యస్. యస్. మిశ్రా, శంభూనాథ్ మిశ్రాలు, నరసింహారావు, సుదర్శన్‌లపై 6-0, 6-2 స్కోరుతో గెలుపు సాధించారు.

మిక్సిడ్ డబుల్స్: యస్. యస్. మిశ్రా, రేఖమిశ్రాలతో ఆడి కుంజా సరస్వతి రెడ్డిలు ఓడిపోయారు, స్కోరు: 6-4 6-2

వెటర్న్ డబుల్స్ ఎస్ రామారావు, యతిరాజులు జాహరుల్లా, బాబురావులపై గెలిచారు. స్కోరు: 6-2, 7-5,

రాష్ట్ర పోలీసు జట్టుకు అయ్యప్ప ట్రాఫీ

అల్లెప్పీ ఏప్రిల్ 27

ఇక్కడ జరిగిన అయ్యప్ప ట్రాఫీ ప్రథమ వాలీబాల్ టోర్నమెంటు కట్టకడవట పోటీలో ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టు అల్వాయెకి చెందిన ఎస్. ఏ. సి. టి. జట్టును ఓడించి ట్రాఫీని గెలుచుకున్నది.

స్కోరు: 15-5, 15-8, 16-14.

రాష్ట్ర హాకీ చాంపియన్ షిప్

ఆర్. టి. సి. కి ఘనవిజయం

హైదరాబాదు, ఏప్రిల్ 27

లంఖాపా మైదానంలో గతసాయంత్రము జరిగిన రాష్ట్ర హాకీ చాంపియన్ షిప్ మ్యాచ్‌లో రోడ్ ట్రాన్సుపోర్టు రిక్రియేషన్ క్లబ్ జట్టు గ్రాన్ హోవర్స్‌పై ఘనవిజయం సాధించింది. విశేషము 6 గోల్సు కొట్టగా ప్రత్యర్థులు ఒక్క గోల్ కూడా చేయలేక పోయారు.

అంతర ఫ్యాక్టరీ ఫుట్ బాల్ టోర్నమెంటు

లోకోషెడ్‌కు విజయం

హైదరాబాదు, ఏప్రిల్ 27

ఇచ్చట గత సాయంత్రము జరిగిన రెండవ వార్షిక అంతర ఫ్యాక్టరీ ఫుట్ బాల్ టోర్నమెంటు ప్రారంభ మ్యాచ్‌లో లాలాగూడాకు చెందిన లోకోషెడ్ జట్టు రామగోపాల్ మిల్స్ జట్టును ఓడించింది.

స్కోరు: 4-1

తొమ్మిదిజట్లు పాల్గొంటున్న ఈ టోర్నమెంటును వర్క్స్ మేనేజరు శ్రీ ఎం. ఓ. థెరియన్ ప్రారంభించారు.

మహబూబ్ కాలేజి పాతశాల ఆటల పోటీలు

సికింద్రాబాదు, ఏప్రిల్ 27

ఇచ్చట జరిగిన మహబూబు కళాశాల పనుశాస్త్ర పాథక హాయ్యర్ సెకండరీ పాతశాల వార్షిక ఆటల పోటీలలో బి. రామదేవరావు, జి. హిమ్మతేశ్వరరావులు చాంపియన్‌లుగా ఎన్నికయ్యారు. వీరుభయులూ పన్నెండవ తరగతి విద్యార్థులు.

కార్మిక, రవాణా, సమాచార శాఖల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి అధ్యక్షత వహించారు.

కోచ్ ఫ్యాక్టరీకి సుందరం కప్పు

మధురై, ఏప్రిల్ 27

ఇక్కడ జరిగిన టి- డి శివస్వామి స్మారక బాల్ బాడ్మింటన్ టోర్నమెంటు పైనల్స్ ఫయినల్ మ్యాచ్‌లో మద్రాసుకు చెందిన ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ జట్టు శంకర్ నగర్‌కు చెందిన ఇండియా సిమెంట్స్ రిక్రియేషన్ క్లబ్ జట్టును 29 24, 29-12 స్కోరుతో ఓడించి టి.వి. సుందరం అయ్యంగార్ స్మారక కప్‌ను కైవసం చేసుకున్నది. కరీమ్ అత్యద్భుతంగా ఆడి తనజట్టు అధిక్యాన్ని నిరూపించుకున్నాడు.

లీడర్స్ క్లబ్‌కు నెహ్రూ ఫుట్ బాల్ ట్రాఫీ

ఎర్నాకులం, ఏప్రిల్ 27

ఇచ్చట జరిగిన నెహ్రూ స్మారక ఫుట్ బాల్ టోర్నమెంటు ఫయినల్ మ్యాచ్‌లో అంధ్రకు చెందిన లీడర్స్ క్లబ్ జట్టు వెల్లింగ్టన్ ఎ. ఆర్- సి- జట్టును 2-1 స్కోరుతో ఓడించి ట్రాఫీని దక్కించుకున్నది. గత సంవత్సరము కూడా ఈ టోర్నమెంటులో లీడర్స్‌కే విజయం దేకూరింది.

ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ సంఘం జట్టు లోగడ జరిగిన మ్యాచ్‌లో సికింద్రాబాదుకు చెందిన ఇ. ఎం. ఇ- కేంద్రం జట్టును 8-2 స్కోరుతో ఓడించి టోర్నమెంటులో తృతీయ స్థానం ఆక్రమించింది.

వింబుల్డన్‌కు జూనియరు ఆటగాడు

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 27

ఈసంవత్సరం జూన్ 20 లగాయతు జూలై 2వ తేదీవరకు లండన్‌లో జరుగనున్న వింబుల్డన్ టోర్నమెంటులో మొదటిసారిగా భారతదేశము నుంచి ఒకేఒక జూనియర్ ఆటగాడు పాల్గొనవున్నట్లు తెలుస్తున్నది- ఈ సందర్భంగా ఈ మాసాంతములో కలకత్తాలో "ట్రియల్స్" జరుగుతాయి.

వింబుల్డన్ టోర్నమెంటు అనంతరం "వింబుల్డన్ లోయి" వెంట ఇతర దేశాలలో పర్యటించే నిమిత్తం మరో ఇద్దరు జూనియరు ఆటగాళ్ళనుకూడా కలకత్తా "ట్రియల్సు"సందర్భములోనే ఎంపికచేస్తారు-

ప్రస్తుతం జూనియర్సులో ఆనంద్ అమృత్‌రాజ్‌కు మంచిపేరు వుంది. భూపతి, బలరామ్, మిశ్రా (సుమంత్ మిశ్రా కుమారుడు) కూడా సువిద్దులే

భారత వింబుల్డన్ జట్టు మే నెల ఉత్తరార్థంలో లండన్‌కు బయలుదేరుతుంది-

1964వ సంవత్సరములో మొదటి పర్యాయంగా జస్టిస్ సింగ్, శ్యామ్ మిశ్రాలు వింబుల్డన్ జూనియర్సు పోటీలో ఇండియాకు ప్రాతినిధ్యం వహించారు-

కృష్ణన్‌పై లాల్ విజయం

తిరువాంకూరు, ఏప్రిల్ 27

ఇక్కడ జరిగినఒక ఎగ్జిబిషన్ పోటీలో రామనాథన్ కృష్ణన్‌ను ప్రేమజిత్ లాల్ 6-2, 6-2 స్కోరుతో ఓడించారు- మరో మ్యాచ్‌లో ఎస్- పి- మిశ్రా రాబీ వెంకటేశన్‌పై గెలుపొందాడు- స్కోరు: 6-4, 6-4.

వెస్టిండీస్ పర్యటన

బిడ్డుపాక్, ఏప్రిల్ 27

వెస్టిండీస్ క్రికెటుజట్టు ఈ సంవత్సరాంతములో మన దేశములో తొమ్మిదివారాలపాటు పర్యటిస్తుంది- ఆ సందర్భముగా అయిదేసి రోజుల మ్యాచులను నాలుగింటిని ఆడుతుంది ఇవిగాక మూడు రోజుల ఫస్టుక్లాసు మ్యాచులు అయిదు, ఒక యూనివర్సిటీ గేమ్ (మూడురోజులు), మరో లెవిఫిటు మ్యాచ్ (3 రోజులు)కూడా వుంటాయి-

ఆసియా యువజన ఫుట్ బాల్ టోర్నమెంటు

మనీలా ఏప్రిల్ 27

ఇక్కడ ఈనెల 30 నుంచి మే15వ తేదీవరకు జరుగనున్న 8వ ఆసియా యువజన ఫుట్ బాల్ టోర్నమెంటులో ఇండియా, గతసంవత్సరపు విజేతలయిన ఇజ్రాయిల్‌లోతో సహా 12 దేశాలు పాల్గొంటున్నాయి. టోర్నమెంటు సందర్భంగా జరిగిన "డ్రా"లో ఇండియాకు ఒకటవ గ్రూపులో స్థానం లభించింది

....

వారంరోజుల పాటు జనపనార మిల్లులు మూయాలని సూచన

ప. బెంగాల్‌లో జనపనార కొరతవల్ల ఏర్పడిన స్థితి

కలకత్తా, ఏప్రిల్ 27

పశ్చిమబెంగాల్‌లో ప్రస్తుతం ముడి జనపనార కొరతవల్ల వారము రోజుల పాటు జనపనార మిల్లులను మూసివేయాలనే ప్రతిపాదనను రాష్ట్రప్రభుత్వము పరిశీలిస్తున్నది- మిల్లుల సంఘం చేసిన ఈ ప్రతిపాదనవల్ల 2.75 లక్షలకు పైగా కార్మికులు ఇబ్బందికి గురి అవుతారు-

వచ్చేనెలలో వారములోజులపాటు జనపనార మిల్లులను మూసివేసిన పక్షములో కార్మికులకు వేతనాల్లో పగం శాతము చెల్లిస్తామని మిల్లు యజమానుల సంఘం ప్రతినిధి ప్రభుత్వానికి తెలియజేశారు

8 ఆటలు మాత్రమే

రాజ్యం వారి:

శకుంతల

నిర్మాత: శ్రీధరరావు, లక్ష్మీరాజ్యం

దర్శకత్వం. కె. కామేశ్వరరావు

సంగీతం: ఘంటసాల

తా: ఎస్. టి. రామారావు, బి. సరోజాదేవి, పద్మశ్రీ వాగయ్య, రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, ముక్కామల, గిరిజాదేవి, శారద, ఇ. వి. సరోజ, నిర్మల.

ప్రభాత్-హైదరాబాద్

రోజు 8 ఆటలు: 1-45, 5-30, 9-15

శ్రీసాయి-బోలారం

ఆటలు: 5-30, 9-15

రాజరాజేశ్వరి-వరంగల్

17 వ సంయుక్త వారం

అనన్య సామాన్యమైన ప్రణయ సన్నివేశాలుగల చిత్రం

కల్పనాలోక్స్:

కాజల్

(ఈస్టుమన్‌కలర్)

తా: మీనాకుమారి, రాజకుమార్, ధర్మేంద్ర, పద్మిని,

హెలెన్ & మహమూద్

దర్శకత్వం: రామ్మహేశ్వరి

సంగీతం: రవి

నేడే ఆఖరి రోజు

లిబర్టీ హైదరాబాద్ ఆటలు: 3-00 6-15, 9-30

ప్రకాష్ హైదరాబాద్

మరియు రీగల్ బొరంగాబాద్ రీగల్ లాతూర్

శారదా-నాందేడ్

ధవలక్ష్మి పిక్చర్స్ ద్వారా రిలీజ్

14వ సంయుక్త వారం

దీపక్ హైదరాబాద్

అజంతా సికింద్రాబాద్

ఆటలు: 3 00 6-45 9-30

శ్రీనివాస్-వరంగల్

కలప వేలము ప్రకటన

486/H3/66

జిల్లా అటవీ శాఖాధికారి కార్యాలయము, వరంగల్ తేది 28-4-69

ఇందు మూలముగా సంబంధితులకు మరియు ముఖ్యస్థులకు తెలుపునది ఏమనగా అటవీ శాఖద్వారా కొట్టబడిన మేలుజాతి కలప అమ్మకము చేయు నిమిత్తము ఇతర జాతుల కలప తదితరము తెలుపబడిన ప్రభుత్వ కార్యాలయంలో బహిరంగముగా వేలము చేయబడును

డిపో పేరు	వేలము తేది	సమయము	ఘనపుటడుగులు
వరంగల్	5 మే 1969	9 A. M.	5000 Cft or 140.000 C M

వేలం నిబంధనలు

(1) హక్కుదారుముందు ప్రతిపాటకు పాటదారులు డిపాజిటు కట్టవలయును.

(2) హక్కుదారు అయిన తరువాత రు. 1/4 డబ్బు కట్టవలయును. మిగిలిన డబ్బు ఒక నెలలో కట్టవలయును. నిర్ణయించిన కాలములో కట్టుటతో పాటను మరల హక్కుదారు చేయబడును. వేలము నిబంధనలు ప్రకారము తీసి నష్టముజరిగిన వారే బాధ్యులు.

(3) హక్కుదారు పూర్తిఅయిన తరువాత సేల్స్‌టాక్స్ 3 1/4% కట్టవలయును

(4) హక్కుదారు తేదినుండి 3 నెలలలోపల లాటులను తీసికొనిపోవలయును.

(5) సాల్వెన్సీ సర్టిఫికెటు సేల్స్‌టాక్స్ సర్టిఫికెటు మరియు ఇన్‌కంటాక్స్ సర్టిఫికెటు అవసరములేదు.

(6) ఆఫీసు పనిచేయు కాలము ఉ॥ 10 గం. సా॥ 5 గం. లోపల లాటులను తెలివరి చేయబడును.

(7) పైన నిర్ణయించిన కాలములో లాటులను తీసుకపోయెడల 100 శాతం రూ. 10 చొప్పున కిరాయ ఒక నెలలో కట్టవలయును. ఇదికూడ చెల్లించనిచో ఒక సంవత్సరమునకు 6 1/4% వడ్డీచొప్పున రెండు నెలల లోపల కట్టవలయును. ఈ మూడు నెలలలోపల కట్టనిచో ఆ లాటులను మరల హక్కుదారు చేయబడును. ఏమి నష్టము జరిగిన వారే బాధ్యులు.

(8) ఇతర వివరములు హక్కుదారు సమయములో తెలుపబడును.

బి. భూమరాజం

జిల్లా అటవీ శాఖాధికారి

వేటి రాత్రి — వేటి రాత్రి

మూవిస్టాన్ వారి: ప్రీత్ న జానే రీత్

దర్శకత్వం: యస్. బెనర్జీ — సంగీతం: కల్యాణ్‌జీ ఆనంద్‌జీ — నిర్మాత: హెచ్. కె. రవి

తా: మమ్మీకపూర్, బి. సరోజాదేవి, జానీవాకర్ వగైరా

అశోక్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30

—చిత్రలోక్ రిలీజ్

ఎ. వి. యం. వారి

లాల్ హీరా

కల్పనలు కల్పనన్ పంజా

నిర్మాతలు రామేంద్ర కిషన్ లక్ష్మీకాంత్ ప్యారేలాల్

రాయల్, ఆషా హైదరాబాద్ — నటరాజ్ సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30

—మూవిస్ విడుదల.

నేటి రాత్రి — నేటి రాత్రి

చందమామ వారి: *దొంగల్లో దొర*

నిర్మాత: డి. ఎల్. నారాయణ — సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

తా: ఎ. వాగేశ్వరరావు, జమున, గుమ్మడి, రేలంగి, కీ॥ శే॥ ఆర్. వాగేశ్వరరావు.

కమల్- హైదరాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30 —నవయుగ

నేడే చూడండి — నేడే చూడండి

జాతీయ అంతర్జాతీయ చలన చిత్రోత్సవ అనుమతి పొందిన

రాజ్యం పిక్చర్స్: నర్తనశాల

తా: ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, ఎల్. విజయలక్ష్మి, రేలంగి.

రాజేశ్వర్-సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-00, 9-30

—నవయుగ

7వ సంయుక్త వారం

శ్రీదేవి ప్రొడక్షన్స్:

పరమానందయ్య శిష్యులు

దర్శకత్వం: సి. పుల్లయ్య — సంగీతం: ఘంటసాల

తా: యన్. టి. రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య, యల్. విజయలక్ష్మి, రోజారమణి.

సాగర్ హైదరాబాద్ — అంజలి సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-00, 9-30

3 వారముల వరకు కాంప్లిమెంటరీలు రద్దు

3వ వారం లక్ష్మీటాకీస్-(వరంగల్)

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్

రేపే సా॥ 3-30కు మ్యాట్నీతో ప్రారంభం

మామూలు ఆటలలో జంటనగరాలలో ప్రథమ సర్వాయంగా ప్రదర్శించుచున్న చిత్రం

రెండు గంటలసేపు కడుపుబ్బ నవ్వించే హాస్యం

WAY OUT WEST OUR RELATIONS

(డబుల్ పోగామ్)

తా: స్టాన్ లారెల్, ఆలివర్ హార్డి.

ప్యారడైజ్ -సికిం॥ బాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-30, 9-30

-వాన్స్ పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి

బసంత్ అలంకార్ రామా

హైదరాబాద్ సికిం॥ బాబాద్ వరంగల్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

అడ్వాన్స్ బుకింగ్

రెండు థియేటర్లలోను పై తరగతులకు మీ సీట్లు ఆటల వేళలలో రిజర్వు చేయించుకోనండి.

తదుపరి మార్పు: పిక్చర్ ప్యాలెస్-నిజామాబాద్

-నవయుగ

హైదరాబాదు-ఎ

శు॥ వారం ఏప్రిల్ 28

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, కార్యక్రమము, 6-40 అం॥వా. 6-45 భక్తిరంజని, శాస్త్రీయ సంగీతం 6-55 మాతృముక్తావళి, 7-00 తె॥వా, 7-15 బృందగీతి 7-20 గాంధీ మార్గము [విజయవాడ నుండి రిలే] 7-45 ఆంధ్రోని మాధ్యాహ్న: వయొలిన్ 8-00 అం॥వా, 8-15 సంకీర్తనము, 8-30 ఎస్. ఎస్. శ్రీనివాస్: వేణువు 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, [విజయవాడ నుండి రిలే], 12-30 వనితావాణి (విజయవాడ నుండి రిలే), 1-30 అం॥వా, 1-40 హిం॥వా, 1-50 తె॥వా, 2-00 వాతావరణ సూచన, 2-01 చిత్ర సీమ. 2-10ఉ॥వా, 2-30 విలాయత్ హుసేన్ ఖాన్ 2-30 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం, ఎస్. విజయలక్ష్మి 5-50 పద్య పఠనం 6-00 అం॥వా, 6-05 ప్రాంతీయ వార్తలు, ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు, 6 25 ప్రస్తుతాంశము, 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7-00 తె॥వా, 7-15 దీక్ష, (విజయవాడనుండి రిలే). 7-25 ముఖ్య ప్రకటనలు, 7-30 జయభేరి రూపకం, (విజయవాడ నుండి రిలే), 7-45 సంగీత కచేరి (విజయవాడనుండి రిలే). 8-50 సార్లమెంటులో నేడు, 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం॥వా, 9-15 ఉ॥వా, 9-30 సాహిత్యనందిని యొక్క పాటలు-వాటి కవితా స్వరూపం ప్రసంగం కథానిక వీయకవిత 10-00 బషీర్ బాఘర్ బృందం 10-15 ఆంధ్రోని మాధ్యాహ్న: వయొలిన్ 10-30 అం॥వా. 10-35 వాతావరణ సూచన, నేటి భావన, జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు బి

89 42 మీ (3355 కిలోసై)

(హైదరాబాదు మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49 02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎవలె. 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాదు ఎవలె, 2-10 గానమధ జి.ఎస్. సుబ్రహ్మణ్యం 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వలె, 7-00 తె॥వా, 7-15 హైదరాబాదు ఎ వలె, 9-15 ఫోకస్ 9-30 హైదరాబాదు ఎ వలె, 10-00 ఎస్. ఎస్. శ్రీనివాస్: వేణువు 10-30 హైదరాబాదు ఎ వలె, 10-35 వాతావరణ సూచన, నేటి భావన, జనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, శుభోదయం. ప్రసార విశేషాలు. 6-40 ఆంగ్లములో వార్తలు, 6-45 భక్తిరంజని: (హైదరాబాదునుండిరిలే). 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె॥వా, 7-15 వాద్య సంగీతం, 7-20 గాంధీమార్గము 7-45 వి.ఎల్. జానకిరామ్: వీణ 8-00 అం॥వా. 8-15 హిం॥వా, 8-30 హైదరాబాదు వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి 1-30 అం॥వా, 1-40 హిం॥వా, 1-50 తె॥వా, 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం, పద్యపఠనం (హైదరాబాదు నుండి రిలే), 6-00 అం॥వా, 6-05 వాద్యబృందం, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం, 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తె॥వా, 7-15 దీక్ష, 7-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం, 7-30 జయభేరి (రూపకం), 7-45 లోకాసత్యవతి, డి. పాండురంగరాజు వయొలిన్, యెల్లా వెంకటేశ్వరరావు మృదంగం 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం॥వా, 9-15 ఫోకస్ 9-30 సాహిత్యనందిని సంచికా కార్యక్రమం, (హైదరాబాదు నుండి రిలే), 10-00 వి. ఎల్. జానకిరామ్. వీణ 10-30 అం॥వా, 10-35 వాతావరణ సూచన జనగణమన, ప్రసార సమాప్తి.

పుచ్చకాయలు వేసవిలో పసందైనవి

పుచ్చకాయలు మనదేశంలో వేసవి కాలములో కాస్తాయి. ఈ క్రింది పద్ధతులను అనుసరించడంవల్ల మేలు రకాల పుచ్చకాయలను పండించి ఎక్కువ లాభాలను పొందవచ్చును.

పుచ్చకాయలరకాలు:- ఢిల్లీవంటి ప్రదేశాలకు ఈక్రింది రకాలు బాగా తగినవి.

అసాహీయమాటో:- ఈ రకం గింజలు చల్లిన 90రోజులకు కాపునకు వస్తాయి. ఇవి ఎర్రనికండకలిగి చిన్న గింజలతో బాగా తియ్యగా ఉంటాయి వీటి బరువు సుమారు 4 కిగ్రా॥ ఉంటుంది. ఈ రకం పుచ్చకాయలు భారీయెత్తున పండించి విక్రయలాభాలు పొందవచ్చును,

మ్యాహాండ్ సైర్ మిడ్ గెట్:- ఈ రకం కాయలు గుండ్రంగా చిన్నవిగా ఉంటాయి. వీటి బరువు సుమారు 2కిగ్రా॥ ఉంటుంది. వీటిపై తొక్క చాలా దళసరిగానూ. ఆకుపచ్చగానూ వుంటుంది. ఇవి ఎర్రనికండతో బాగా తియ్యగా వుంటాయి. మన పెరటిలో పండించడానికి ఇవి ఎంతో బాగుంటాయి

వీటికి అనువయిన నేలలు:- ఇంకపున్న నేలలలోనూ, ఇసుకనేలలో బాగా కాస్తాయి.

నదులగట్లపై వీటిని పండించుట:- గింజలు చల్లడానికిముందే ఇసుకతిప్పలో గోతులను ముందుగా త్రవ్వి వుంచాలి. ఇక్కడ ఎంతదూరములో నీరులభిస్తుందో చూచినట్టి మనము తీయవలసిన గోతులలోతు ఆధారపడి వుంటుంది నీరు కనుక లోతుగా వుంటే గోతులు కూడా లోతుగా త్రవ్వాలి. నీరుచేరువగా వున్నట్లయితే గోతులు అంతలోతుగా త్రవ్వనక్కరలేదు ఈ గోతులు 8 న్నర మీటర్ల (11న్నర అడుగుల) దూరము ఉండేటట్లు త్రవ్వాలి. ఒక్కొక్క వరుస మధ్య 1.25 మీటర్ల (4 అడుగుల) దూరం వుండాలి.

గింజలు త్వరితముగా మొలకెత్తడానికి వీలుగా విత్తనాలనుతడిగుడ్డలో గాని గోనెసంచిలోగాని వేసి వెచ్చగా వుండే ఇనుకలో మన్ను క్రింద 48 గంటలసేపు కప్పిపెట్టాలి.

ఒక్కొక్క గోతిలో 6 గింజలు చొప్పున పాతాలి.

వాయువ్యదిశమండి వీచే చలిగాలి నుండి లేతపాదులను సంరక్షించడానికి దట్టమైన "కాన్స్‌గడ్డి"ని గోతుల చుట్టూ పెంచాలి. ఈ గడ్డి గింజలు చేలలో కూరుకుపోకుండా కూడా కాపాడుతుంది, అంతే కాకుండా పాదులుబాగాఅల్లుకుపోవడానికికూడా ఈ గడ్డి తోడ్పడుతుంది, ఈ గడ్డి పుచ్చకాయలు మాగిపోకుండాకూడా కాపాడుతుంది.

పొలాల్లో పుచ్చకాయల పెద్దయం:- పుచ్చకాయలను ఇసుకవర్రెలలోనే కాకుండా పొలాలలోకూడా పండించవచ్చును. 0.6పోటరు (2 అడుగుల) దూరములో కాలువలు త్రవ్వాలి. 1.25మీటర్ల (4 అడుగుల) దూరంలో కాలువల రెండువైపులా మట్టితో గట్లుకట్టాలి. పాదుకు నాలుగు లేక ఐదు మొలకెత్తు గింజలను ఈ గట్లపై ఫిబ్రవరి ఆఖరివారంలో వాతావరణం వేడిగా వున్నప్పుడు పాతాలి.

పుచ్చకాయలను పొలాల్లో పండించేందుకు బాగా చివికికుళ్ళిన పేంద్రియపు పెరువును, 100 కిలో గ్రాముల సూపర్‌ఫాస్ఫేట్‌ను ఒక ఎకరానికి వేయాలి.

పూతపట్టగానే 100కిగ్రా॥. అమోనియం సల్ఫేట్‌లో 50గ్రాముల పొటాషియమ్ సల్ఫేట్ కలిపివేయాలి,

నీరు పెట్టుట:- పొలానికి నీరు ఎప్పుడుపెట్టాలో కనిపెట్టి అదనులో పాదులకు నీరుపెట్టవలసివుంటుంది ఇది చాలా ముఖ్యము.

పండ్లను కోయుట:- పుచ్చకాయలను కోతకు రాగానే కోసివేయాలి. ఈ పంటను కోయుటకు తగిన సూచనలు.

బాగా మగ్గిన పుచ్చకాయపై చిటికవేసినట్లయితే "డల్"-"డల్"అనే శబ్దం అవుతుంది. అలా కాకుండా వేరొక శబ్దం ఇచ్చినట్లయితే ఆ కాయ ఇంకా తయారుకాలేదన్నమాట.

పండినకాయలుగల పుచ్చతీగ వాడి ఎండిపోతుంది.

పండిన పుచ్చకాయ పై పెచ్చు ఆకుపచ్చగాగాని, తెలుపుతో కూడిన పసుపుపచ్చరంగుగాని ఉంటుంది.

బాగా పండిన పుచ్చకాయను అరచేతితో ఆదిమినట్లయితే పెళపెళలాడే శబ్దం ఇస్తుంది

మ్యాహాంప్ సైర్ మిడ్ గెట్ రకం కాయలు అదనులో కోయడం ఆలస్యం చేసినట్లయితే అవి పీడులు తీయవారంభిస్తాయి.

రాబడి:-సగటునఅసాహీయమాటో రకం నుండి రెండు మూడు కాయలు వస్తాయి. మ్యాహామ్ సైర్ మిడ్ గెట్‌కి అయితే పాదుకు బరువు లేక ఆరు కాయలు ఉంటాయి. మొత్తముమీద ఎకరానికి 220నుండి 800 క్వింటాళ్ళ (600నుండి 220 మణుగులు) పంట వుంటుంది

చీడలు, తెగుళ్ళు:- ఎర్ర గుమ్మడి బరెపురుగు పుచ్చపాదులకు చాలా నష్టం కలిగిస్తుంది. ఈ పురుగు ఆదిలో పుచ్చపాదుల లేతఆకులనుతినివేయడం ద్వారా పంటను నాశనంచేస్తుంది వీనిని అరికట్టడానికి ఎకరానికి 4నుండి 5 కిగ్రా॥ చొప్పున 2.5 శాతము బి హెచ్ సి ని పాదులపై ఉదయము పూట చల్లాలి,

అసాహీయమాటో మ్యాహామ్ సైర్ మిడ్ గెట్ పుచ్చపిత్తనాలను ఈక్రింది చోటినుండి పొందవచ్చును.

డివిజన్ ఆఫ్ హార్టికల్చర్ ఇండియన్ అగ్రికల్చరల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ న్యూఢిల్లీ

కొత్త చిక్కడపల్లి వంతెన ప్రారంభోత్సవం

హైదరాబాదు, ఏప్రిల్ 27

జంటనగరాలలో అతిక్రింద ప్రదేశంలోను రద్దీ ప్రదేశములోను వున్న నారాయణగూడా నాలాపై విస్తరించబడిన కొత్త చిక్కడపల్లి వంతెనకు రేపు సాయంత్రం 6 గంటలకుముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ కెంచు రామా నాయుడు అధ్యక్షత వహిస్తారు. ఈ సమయములో మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 7 వరకు రాకపోకలు పాత వంతెన మీదుగా సాగుతాయి.

రాకపోకల సౌకర్యాల దృష్ట్యా నే కాక వర్షాకాలంలో ఒడ్లుకోసుకుంటూ పారే నారాయణగూడా నాలావల్ల ఏర్పడే ఇబ్బందులదృష్ట్యాకూడా యీ వంతెనకు ప్రాధాన్యము ఉంది. ఇటువంటి ప్రాధాన్యమే గల ఆలోక్ నగర్ వంతెనకు మూడు నాలుగు మాసాల క్రితం ప్రారంభోత్సవము జరిగింది.

గోవాలో ఎన్నికల తేదీల నిర్ణయం

మే నెలాఖరు లోగా కేంద్రం నిర్ణయిస్తుందట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

గోవా భవిష్యత్తును నిర్ణయించగల గోవా శాసనసభ ఎన్నికల తేదీలను మే నెలాఖరు లోగా కేంద్రం నిర్ణయిస్తుందని నేడు గోవా ముఖ్యమంత్రి శ్రీ దయానంద బాండోర్కర్ విలేఖరులకు చెప్పారు.

నేడాయన ప్రధాని శ్రీమతిఇందిరాగాంధిని కలిసి 6 నిమిషాలు మాట్లాడి వచ్చిన అనంతరము ఈ సంగతి చెప్పడం జరిగింది.

కళ్వా సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ - హైదరాబాదు

ఫోన్ నెంబరు 42262

హైదరాబాదు, ఏప్రిల్ 27

చిలకాయలు	38	390
ఉల్లిగడ్డ	14	23
చింతపండు	125	170
నువ్వులు	180	200
కుసుమలు	100	1.0
ఆముదాలు	1.9	128
వేరుశనగపప్పు	136	152
పనియాలు	245	265
ఎల్లిపాయలు	145	160
పసుపుగోల	120	128
పసుపు వాడి	15	130
ఉలవలు	65	68
బెల్లము	44	55
తయిదలు	87	88
కందులు తెల్ల	82	86
కందులు ఎర్ర	75	78
పెసర్లు	95	97
మినుములు	55	91
శనగలు	22	128
పత్తిగింజలు	72	75
మినుప పప్పు	1.6	118
పెసర పప్పు	125	128
కందిపప్పు పెద్ద	112	115
కందిపప్పు చిన్న	100	104
శనగపప్పు	100	1.5
బియ్యం గోధుమలు	125	145
శర్కర "	125	140
ఎర్రపి "	117	118

రేపే ఉదయం 11-0 గంటల ఆటతో ప్రారంభం

ఆ నర్తకి అతనిని ఊహించలాల్లో నిలిపినప్పటదాకా అతడు కేవలం గైడ్ మాత్రమే! ఆమె సారమంజీర ధ్వనులతో ప్రతిభుడైన అతడు ప్రజల ప్రార్థనలతో అమరుడైనాడు!!

నవకేతన్ ఇంటర్నేషనల్స్: * గైడ్ *

Navketan International's

guide

PRINTED & PROCESSED IN NEW YORK

నిర్మాత: దేవానంద్

దర్శకత్వం: చేతనానంద్

సంగీతం: ఎస్. డి. బర్మన్

తారాగణం:

- దేవానంద్
- వహీదా రెహమాన్
- కిషోర్ సాహు
- లీలాచట్నీస్
- అన్వర్ హుసేన్
- ఉల్లాస్.

PRODUCED BY DIRECTED BY

DEV ANAND VIJAY ANAND

MUSIC BY PHOTOGRAPHY BY

S. D. BURMAN FALI MISTRY

ప్యాలెస్-హైదరాబాద్ అజంతా-సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: 11-00, 2-30 6-00, 9-30 గం॥

అడ్వాన్సు బుకింగ్

మొదటి రెండు ఉన్నత తరగతులకు

ప్యాలెస్: ఉ॥ 11-00 నుండి 12-00 గం. వరకు మరియు సా॥ 4-0 నుండి 5-0 గం॥ వరకు.

అజంతా: ఉ॥ 10-0 నుండి 1-0 గం॥ వరకు మరియు సా॥ 4-0 నుండి 6-0 గం. వరకు.

కాంప్లిమెంటరీలు రెద్దు వేరవు. -శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్

రీ టెండర్ నోటీస్

లైసెన్సు కలిగియున్న కంట్రాక్టర్లనుండి సీలుచేయబడిన మీ టెండరులను యీ క్రింద యివ్వబడిన పత్రగానములు 1-5-66 నుండి 31-10-66 వరకు సప్లయిచేయుటకుగాను 25-5-66 తేదీన సాయంకాలము 3-00 గంటలకు సూపరింటెండెంటు పత్రుపోషణ అభివృద్ధి శాఖదముగారి కార్యాలయమునకు చేరవలయును. టెండరు ఫారములు మరియు యితర నిబంధనలు సూపరింటెండెంటుగారి కార్యాలయమునుండి కార్యాలయము పనిచేయు రోజులలోరు. 5-10 లకు పెట్టి ఒక్కంటికి చెల్లించి పొందగలరు. ఈ ఖరీదు వాపసుచేయబడదు. పత్రగానములు వివరములు.

(1) మొక్క జొన్న (2) జొన్నలు
(3) తవుడు (4) పల్లి పిండి
(5) ఉప్పు (6) ఎండు జొన్న (7) మాసలు.

సం. సూపరింటెండెంట్

కేటిల్ ఫీడింగ్ ఫారమ్, కరీంనగర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పశుసంవర్ధకశాఖ, నిజామాబాద్

టెండర్ నోటీసు

నిజామాబాద్, సెంట్రలైజ్డ్ సెమన్ కలెక్షన్ కేంద్రంలో 1966-67 సంవత్సరానికి అనగా 1-4-66 నుండి 31-3-67 వరకు పశుపోషక సరఫరాల సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

1. పరిమాణం: 27000 కిలోగ్రామ్స్,
2. అంచనా ఖరీదు: రు. 18,500/-
3. కంట్రాక్టు కాలం: 1-4-66 నుండి 31-3-67
4. టెండర్ డాక్యుమెంట్ల ఖరీదు: రు. 5-10
5. ధరావతు పైకం: ఒక వస్తువుకు రు. 500/- అంతకంటె ఎక్కువ వాటికి రు. 100/-
6. టెండర్లు ఇచ్చే గడువు: టెండర్లు స్వీకరించే తేది, సమయం. } 12-5-66 సా॥ 3-0 గం. వరకు
7. టెండర్లు తెరచే తేది, సమయం: 12-5-66 సా॥ 3-30

టెండర్ ఫారములు మార్చకూడదు. కావలసిన ఏ వివరములైన అసిస్టెంట్ రిసర్చ్ ఆఫీసర్ కార్యాలయం: సెంట్రలైజ్డ్ సెమన్ కలెక్షన్ సెంటర్, నిజామాబాద్ నుండి పనిరోజులలో పొందవచ్చును.

టెండర్ డాక్యుమెంట్లు అసిస్టెంట్ రిసర్చ్ ఆఫీసర్ కార్యాలయం, సెంట్రలైజ్డ్ సెమన్ కలెక్షన్ సెంటర్, నిజామాబాద్ నుండి పొందవచ్చును.

తక్కువ టెండర్ అంగీకరించుటకు పశుసంవర్ధక శాఖాధికారి అర్హుడు కాడు. ఏ కారణములు చూపక ఏ టెండరయిన లేక అన్ని టెండర్లు నిరాకరించుటకు లేక ఏదయిన లేక ఎక్కువ టెండర్లు కొంత భాగం అంగీకరించుటకు హక్కుకలిగి యున్నారు.

(ఎమ్. ఎమ్. హెచ్. సిద్దిఖి)

అసిస్టెంట్ రిసర్చ్ ఆఫీసర్,
సెంట్రలైజ్డ్ సెమన్ కలెక్షన్ సెంటర్
నిజామాబాద్.

జంటనగరాలలో రేపే సా॥ 2-30కు మ్యాట్నీతో ప్రారంభం

విశ్వశాంతి పిక్చర్స్ సమర్పించు, మంజులా సిండికేట్స్:

* యెవరాత్రి? * (తెలుగు)

నిర్మాత: వి. విశ్వేశ్వరరావు

దర్శకత్వం: శంకర్

తా: వి. సరోజాదేవి, యం. జి. రామచంద్రన్, నంబియార్, నాగేష్, మనోరమ.

కమల్ రీగల్ మనోహర్

హైదరాబాద్ హైదరాబాద్, కైరతాబాద్ సికిం॥ బాబాద్

అన్ని థియేటర్లలో ప్రతిరోజు 3 ఆటలు.

2-30, 6-00, 9-30 3-00, 6-30, 9-30 2-30, 6-00, 9-30

మరియు మార్కండేయ వరంగల్ మోహన్ నిజామాబాద్ శ్రీనివాసమహాల్ ఖమ్మం

శ్రీ లక్ష్మీటాకీస్ -రామవరం

-వాణి రిలీజ్

Eldorado printed and published by [illegible] Eldorado [illegible] Hyderabad (A.P.)